# బైబిలు పండుగలు

పరిశుద్ధ గ్రంథములో పరమతండ్రియైన యావె మనకు అనుగ్రహించిన పండుగలు చాలా విలువైనవి. అర్థవంతమైనవి, సంతోషింపతగినవి. పాత నిబంధనలోని భక్తులేకాదు క్రొత్త నిబంధనలో భక్తులు సహితం వాటిని ఆచరించారు. అవే నిజమైన పండుగలు, యషువ మెస్సీయ మరియు ఆయన శిష్యులు, తరువాత వారి అనుచరులు ఆచరించారు. వారే గదా మన మాదిరి? మరి మనము కూడా ఆచరించాలి గదా! అందుకే క్రొత్త నిబంధనలో వారు ఆచరించిన విషయాలు చదవండి. వారి మాదిరిని వెంబడించండి. క్రొత్త నిబంధనలో మెస్సీయ శిష్యులు ఆచరించినవి చదవండి.

| బైబిలులోని యావె పండుగలు | క్రొత్త నిబంధనలో మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించినవి |
|---|---|
| 1. క్రొత్త సంవత్సర పండుగ<br>ఆబీబ్/నీసాన్ 1 ఎస్తేరు 3:7, నిర్గమ 12:2 | మనకు మార్చి-ఏప్రిల్ నెలలో వచ్చు దీనినే సంవత్సరాది ఉగాది అని అంటారు. ఇది బైబిలు పండుగ, నిర్గమ 40:2, ద్వితీ 11:12, కీర్తనలు 66:11, 2 దిన 29:17, ఎజ్రా 10:17 |
| 2. పస్కా పండుగ<br>ఆబీబ్/నీసాన్ 14 లేవీ 23:5 | మనకు మార్చి-ఏప్రిల్ నెలలో వచ్చును. మెస్సీయ మరణ దినమునకు సాదృశ్యము. రొట్టె-ద్రాక్షరసం తీసుకుంటూ పాద ప్రక్షాళణతో ఆచరించవలసిన పండుగ, నిర్గమ 13:10, మార్కు 14:1-35, అకార్య 12:4, 20:6, 1 కొరింథీ 11:23-31 |
| 3. పులియని రొట్టెల పండుగ<br>ఆబీబ్/ నీసాన్ 15-21 లేవి 23:6-8 | మనకు మార్చి-ఏప్రిల్ నెలలో వచ్చును. పులిపిండిలేని ఆత్మీయ జీవితమును గూర్చి తెలియపరుస్తున్న పండుగ అ॥ కార్య 12:3, 20: 6, 1 కొరింథి 5:8 |
| 4. వారముల పండుగ (పెంతెకొస్తు పండుగ)<br>సీవాన్‌లో మొదటిదినము లేవి. 23:9-21 | మనకు మే-జూన్ నెలలో వచ్చును, వారములోని మొదటి దినమున వచ్చును. పరిశుద్ధాత్మకు సాదృశ్యమైన పండుగ అకార్య 2:1, 20:16, 1 కొరింథి 16:9 |
| 5. జ్ఞాపకార్థ శృంగధ్వని పండుగ<br>ఏతనీమ్ 1 లేవి 23:23-25 | మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది మెస్సీయ రెండవ రాకడను తెలియజేయు పండుగ 2 థెస్స 4:16 |
| 6. పాప ప్రాయశ్చిత్తార్థదినము<br>(ఉపవాసదినము) ఏతనీమ్ 10 లేవి 23:26-32 | మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది మెస్సీయ రక్తము ద్వారా మనకు పాప ప్రాయశ్చిత్తము జరుగునని తెలియపరచు దినము అ॥ కార్య 27:9 |
| 7. పర్ణశాలల పండుగ<br>(గుడారముల పండుగ)<br>ఏతనీమ్ 15-21, లేవీ 23:33-35, 39:44 | మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది మెస్సీయ జన్మదినమును తెలియపరచు పండుగ, యోహాను 7:12-14-37, అ॥కార్య 18:21 ఇంగ్లీషు బైబిల్లో చదవండి. |
| 8. అంత్యదినమైన మహాదినము<br>ఏతనీమ్ 22లేవీ 23:36-39 | మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వచ్చును. ఇది రాబోయే తీర్పు దినమునకు సాదృశ్యమైయున్నది. యోహాను 7:37 |
| 9. వారపు విశ్రాంతిదినము<br>ప్రతి నెలకు 4,5 దినములు లేవి 23:3 | ఇది ప్రతి వారాంతమున వచ్చును, ఆరు దినములు పనిచేయు దినములు యెహె 46:11, లూకా 13:14, ఏడవ దినము విశ్రాంతి దినము మత్తయి 28:1, మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించారు, మత్తయి 24:20, లూకా 4:16, హెబ్రీ 4:9, అ॥ కార్య 17:2 |
| 10. నెలపొడుపు దినము<br>ప్రతీ నెల ఆరంభదినము<br>సంఖ్య 10:10, 28:11 | ఇది ప్రతి బైబిలు నెల మొదటి దినమున వచ్చును, భక్తులు ఆచరించిరి. ఆచరించమని వ్రాయబడినది. 2 రాజులు 4:23, యెషయా 66:23, కొలస్సీ 2:16,17 |

**గమనిక : జనవరి 1 క్రొత్త సం॥ము, డిశంబర్ 31 వాచ్ నైట్ సర్వీస్, లెంట్, గుడ్ ఫ్రైడే-ఈస్టర్ స డే, క్రిస్టమస్ అనునవి, బైబిల్లోలేని పండుగలు, ఇవి అన్యాచారము నుండి క్రైస్తవ్యమునకు సంక్రమించినవి. వీటికి బైబిలు వాక్యాధారములు లేవు.**